ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



కుమరం భీం
జిల్లా వార్తలు

8

సోమవారం 5 ఫిబ్రవరి 2024

10న విద్యార్థులకు పోటీలు

ఆసిఫాబాద్ రూరల్, ఫిబ్రవరి 4: జాతీయసైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల10న జిల్లాస్థాయి ఉన్నత పాఠశాలల విద్యార్థులకు పేయింటింగ్, కవిత్వం, పాటల, ఉపన్యాస పోటీలు జిల్లాకేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో నిర్వహిస్తున్నామని జిల్లాసైన్స్ అధికారి మధుకర్ ఒకప్రకటనలో తెలిపారు. దీనికోసం పాఠశాలస్థాయి పోటీలునిర్వహించి మండలస్థాయికి నలుగురువిద్యార్థులను పంపించాలన్నారు. అందులో నుంచి మండలస్థాయిలో నలుగురు విద్యార్థులను ఎంపికచేసి జిల్లాస్థాయికి పంపించాలన్నారు. ఉత్తమ ప్రతిభకనబర్చిన వారిని ఈనెల 28న రాష్ట్ర రాజధాని రవీంద్రభారతిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పంపిస్తామన్నారు. మిగితా వివరాలకు 9441140434 సంప్రదించాలన్నారు.

చిరు వ్యాపారులకు ఆర్థికంగా చేయూతనిద్దాం



తినుబండారాలను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 4: చిరువ్యాపారుల వద్ద కొనుగోలు చేసి వారికి ఆర్థికంగా చేయూతనిద్దామని కలెక్టర్ హేమంత్ బోర్కడే అన్నారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని కోట్నాక భీంరావు పిల్లల ఉద్యానవనంలో ప్రతిఆదివారం పార్కును సందర్శించే వారికి అల్పాహారం, తినుబండారాల విక్రయ కేంద్రాన్ని సమగ్రగిరిజనాభివృద్ధి సంస్థ అధికారి ఖుష్బు గుప్త, అదనపుకలెక్టర్ దీపక్‌తివారి, ఎమ్మెల్యే కోవలక్ష్మితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఆదివారం పిల్లల ఉద్యానవనానికి కుటుంబసభ్యులతో వచ్చేవారు చిరువ్యాపారుల వద్ద కొనుగోలు చేసి వారికి ఆర్థికంగా తోడ్పాటు అందించాలన్నారు. తద్వారా చిరు వ్యాపారులను ప్రోత్సహించి ఉపాధి కల్పించినట్లు అవుతుందని తెలిపారు. విక్రయకేంద్రాలలో చూడ్వ, దహీవడ, ఖారా, బిస్కెట్‌లు, కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

వాంకిడి వాసికి తెలుగువెలుగు జాతీయ నంది అవార్డు



అవార్డు అందుకుంటున్న అభిలాష్

ఆసిఫాబాద్ రూరల్ /వాంకిడి, ఫిబ్రవరి 4: జిల్లాలోని వాంకిడికి చెందిన డాక్టర్ నూతి అభిలాష్‌కు విద్యారంగంలో కృషి చేసినందుకు యువచైతన్య వెల్ఫేర్ సొసైటీ, విశ్వకర్మ సేవాఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో స్వామి వివేకానంద సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాల-2024 ముగింపు సందర్భంగా తెలుగువెలుగు జాతీయ నంది అవార్డు అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. అవార్డును హనుమకొండ లోని టీఎన్జీవో భవన్‌లో ఆదివారం జరిగిన ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ శాసనసభ్యుడు నాయిని రాజేందర్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు, హనుమకొండ జిల్లాపరిషత్ చైర్మన్ డాక్టర్ మారెపల్లి సుధీర్ కుమార్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవార్డు తన మీద మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. తన సేవలకు లభించిన గుర్తింపుకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. జిల్లా వాసికి అవార్డు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి

● రాష్ట్ర అధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్

ఆసిఫాబాద్ రూరల్, ఫిబ్రవరి 4: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని సెక్రెటరీల సంఘం రాష్ట్రఅధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్ కోరారు. జిల్లా కేంద్రంలోని ఎస్ఎం గార్డెన్‌లో ఆదివారం నిర్వహించిన పంచాయతీ సెక్రెటరీల ఆత్మీయ సమ్మేళనానికి రాష్ట్ర ప్రధానకార్యదర్శి మనోహర్‌రెడ్డి, జిల్లాపంచాయతీ అధికారి ఓమర్ హుస్సేన్‌తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంచాయతీకార్యదర్శులు అనేకసమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. గత ప్రభుత్వం సెక్రెటరీలను రెగ్యులర్ చేస్తున్నట్లు ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ పూర్తిస్థాయిలో జగరలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం దృష్టికి సమస్యలు తీసుకు వెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ఓపీఎస్‌లను జేపీఎస్‌లుగా ప్రమోట్ చేయాలని కోరారు. జీపీఎస్‌లకు వెంటనే రెగ్యులర్ సర్వీస్ ఇవ్వాలన్నారు. డీపీవో ఉమర్ హుస్సేన్ మాట్లాడుతూ పంచాయతీ సెక్రెటరీలు గ్రామాల అభివృద్ధిలో ముఖ్యపాత్ర పోషిస్తున్నారని అన్నారు. భవిష్యత్‌లో కూడా ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ గ్రామాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. సెక్రెటరీలు సమర్థవంతంగా పని చేసినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అనంతరం ముఖ్య అతిథులను జిల్లా పంచాయతీ సెక్రెటరీల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కృష్ణ, ప్రధానకార్యదర్శి శ్రావణ్, కార్యదర్శులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా కబ్జా



ఇటీవల ఎమ్మెల్యే హరీష్‌బాబును కలిసిన సర్‌సిల్క్ ఎఫ్ కాలనీవాసులు

మూతపడిన సర్‌సిల్క్ మిల్లు గేటు

- సర్‌సిల్క్ లిక్విడేషన్ స్థలాలు ఆక్రమిస్తున్న కబ్జాదారులు
- రికార్డులు లేకుండా అమ్మకాలు
- పట్టించుకోని రెవెన్యూ అధికారులు

కాగజ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 4: సర్‌సిల్క్ లిక్విడేషన్ స్థలాలపై కొంత మంది దళారుల కన్నుపడింది. యథేచ్ఛగా ఆక్రమణలు చేసి ఎలాంటి పత్రాలు లేకున్నా కూడా అమ్మకాలు సాగించి లక్షలు గడిస్తున్నారు. పట్టించుకోవాల్సిన రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో ఈ దందా మూడు పువ్వులు ఆరుకాయలుగా మారింది. సర్‌సిల్క్‌మిల్లు మూతపడిన తర్వాత కార్మికులకు బకాయిలు చెల్లించటం కోసం భూములను విక్రయించాలని నిర్ణయించిన దరిమిలా ఈ మిల్లు పరిధిలోని మొత్తం 455ఎకరాల స్థలాన్ని విక్రయించేందుకు 2009లో లిక్విడేటర్‌ను నియమించారు. అప్పట్లో ఈవేలం పాటల్లో మొత్తం 11మంది పాల్గొనగా, ఇద్దరు కొనుగోలు చేశారు. ఇందులో వెంకటనారాయణ అనే బిడ్డర్ ఒక్కరే 186ఎకరాల భూమిని రూ.3కోట్లతో వేలం పాడి దక్కించుకున్నారు. అప్పట్లో భూమి ధరకు ఎకరాకు మూల విలువగా రూ.50వేలుగా నిర్ణయించగా, మూడు రేట్లు వేలం పాటగా ఖరారు చేశారు. ఇందులో అత్యధికంగా రూ.1.55లక్షల చొప్పున చెల్లించిన వెంకట నారాయణకు 186ఎకరాలు హైకోర్టు సమక్షంలోనే సెటిల్‌మెంటు చేశారు. ఇందుకు సంబంధించి రిజిస్ట్రేషన్ కూడా 2017లో పూర్తి అయింది. అయితే ఈ స్థలాన్ని మ్యూటేషన్ చేయించుకునేందుకు కొనుగోలుదారుడు ప్రయత్నాలు ప్రారంభించగా అసలు కథ ఇక్కడే మొదలు అయింది. మూడు రోజుల క్రితం సర్‌సిల్క్ ఎఫ్ కాలనీలో భూమిలో అక్రమ నిర్మాణాలు ప్రారంభించగా కాలనీవాసులు అడ్డుకొని ఎమ్మెల్యే, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు.

కేసులు నమోదు అవుతున్న ఆగని ఆక్రమణలు..

ఈ స్థలాల్లో ఆక్రమణలపై కొనుగోలుదారులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తుండడంతో పోలీసులు పలు కేసులు నమోదు చేశారు. కొంతకాలంగా పలువురు ఆక్రమణదారులపై కేసులు నమోదు చేస్తున్నా తిరిగి ఎక్కడో ఒక్కచోట కబ్జాలు వెలుస్తూనే ఉన్నాయి. ప్రస్తుతం భూముల ధర భారీగా పెరగటంతో రాజకీయ నేతల కన్ను ఈ భూములపై పడిందనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే కొంతమందిని ప్రేరేపించి ఆక్రమణలు చేయించారన్నది కొనుగోలు దారుడి వాదన. వాటిని ఖాళీ చేయించి తన భూమిని మ్యూటేషన్ చేసి స్వాధీనం చేయాలని కొనుగోలుదారుడు అటు పోలీసులను, ఇటు అధికారులను పలుమార్లు కలిసి విన్నవించినా ఫలితం లేదు. దీంతో బిడ్డర్ వెంకట నారాయణ కోర్టును ఆశ్రయించారు. కోర్టు కూడా కొనుగోలుదారుడికి అనుకూలంగా ఆదేశాలు జారీచేసింది. అయితే కోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ విచ్చలవిడిగా ఆక్రమణలు వెలుస్తున్నాయి. లిక్విడేషన్ భూములకే రక్షణ లేకుండా పోతుండటంతో అంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగజ్‌నగర్ సర్‌సిల్క్ భూముల్లో యథేచ్ఛగా ఆక్రమణలు పుట్టగొడుగుల్లా వెలుస్తుండటంతో మూడురోజుల క్రితం ఏకంగా కాలనీవాసులే ఆందోళన బాటపట్టారు. తామంతా మిల్లులో పనిచేసిన కార్మికులమని, ఈ భూములను కార్మికేతరులు కబ్జా చేయటంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమకు న్యాయంచేయాలని కోరుతూ సిర్పూరు ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబుకు వినతిపత్రం కూడా అందజేసి సమస్యను వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే రెవెన్యూ అధికారులతో పాటు లిక్విడేటర్‌తో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. అలాగే రెవెన్యూ అధికారులకు కూడా వినతిపత్రాలను అందజేశారు. అయినా కూడా ఇంత వరకు స్పందన లేదు. ఇప్పటివరకు లిక్విడేషన్ చేసి భూమి ఎంత..? ఎంత భూమి ఆక్రమణ జరిగిం? తెలియాల్సి ఉందని కాలనీవాసులు పేర్కొంటున్నారు. ఈ విషయమై తహసీల్దార్ కిరణ్‌కుమార్‌ను సంప్రదించగా సర్‌సిల్క్ లిక్విడేషన్ భూముల్లో అక్రమ నిర్మాణాలను నిలిపేశామన్నారు.

అందరూ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలి

● హైకోర్టు న్యాయమూర్తి సూరెపల్లి నంద



మాట్లాడుతున్న రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి సూరెపల్లి నంద

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 4: ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని హైకోర్టు న్యాయమూర్తి సూరెపల్లి నంద అన్నారు. ఆదివారం కలెక్టరేట్‌లో దియాలిబాయి లాల్‌చంద్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ దయానంద్ గౌరి, సభ్యులు మీరాగౌరి సౌజన్యంతో హైదరాబాద్ మల్లారెడ్డి నారాయణ హాస్పిటల్ ఆధ్వర్యంలో న్యాయవాదులు, కోర్టు, కలెక్టరేట్, జిల్లా పోలీసు కార్యాలయ, ఉద్యోగుల కొరకు ఏర్పాటు చేసిన మెగావైద్యశిబిరం, మెగా న్యాయఅవగాహన సదస్సుకు ఆమెముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఆమెకు జిల్లాన్యాయమూర్తి ఎంవీరమేష్, కలెక్టర్ హేమంత్‌బొర్కడే, అదనపుకలెక్టర్ దీపక్ తివారి, ఎస్పీ సురేష్‌కుమార్, జిల్లా అటవీఅధికారి నీరజ్‌కుమార్ టిబ్రివాల్, జిల్లా ఆరోగ్య శాఖాధికారి తుకారాం స్వాగతం పలికి పుష్ప గుచ్ఛం అందజేశారు. అనంతరం ఆమె పోలీసుల గౌరవవందనం స్వీకరించి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచం క్యాన్సర్ ముప్పును ఎదుర్కొంటోందని, ప్రాథమిక స్థాయిలోనే నిర్ధారణ జరిగితే వెంటనే చికిత్సతీసుకొని వ్యాధిని అరికట్టవచ్చన్నారు. వైద్యశిబిరంలో క్యాన్సర్, కార్డియాక్ స్క్రీనింగ్, ఈఎన్‌టీ, డయాబెటిస్, దంత సమస్యలు, ఇతర, వైద్యపరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా ప్రతివ్యక్తి న్యాయచట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. చట్టంముందు అందరూ సమానమేనన్నారు. పేదలు న్యాయపరమైన సమస్యలు ఎదురైనప్పుడు తమకేసులపై ఉచితంగా వాదించేందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించి న్యాయసేవలను పొందవచ్చని తెలిపారు. చట్టంలోని ప్రతిఅంశంపై అవగాహన కలిగిఉండాలన్నారు. ఇందుకోసం మండలాలు, గ్రామాల్లో న్యాయఅవగాహన సదస్సులు ఏర్పాటుచేయాలని అధికారులకు సూచించారు. వైద్యశిబిరంలో అధికసంఖ్యలో ఉద్యోగులు పరీక్షలు చేయించుకున్నారు. ఈసందర్భంగా మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రివైద్యులు, సిబ్బందిని శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఆసిఫాబాద్, సిర్పూర్‌జూనియర్ సివిల్‌జడ్జిలు యువరాజ్,అజయ్,అదనపుకలెక్టర్ దాసరివేణు, ఏఎస్పీ అచ్చేశ్వర్‌రావు, బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు సతీష్‌బాబు, న్యాయవాదులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



శిబిరంలో పాల్గొన్న ఉద్యోగులు

ప్రశాంతంగా కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్ పరీక్ష



పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ప్రత్యేకాధికారి ప్రశాంతి

సిర్పూర్(టి), ఫిబ్రవరి 4: సాంఘిక సంక్షేమ గురుకుల సొసైటీ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు నిర్వహించిన కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా కోఆర్డినేటర్ పొలోజు బాలరాజు తెలిపారు. సిర్పూర్(టి) బాలురపాఠశాలలో 347మందికి 338మంది, సిర్పూర్(టి) బాలికల పాఠశాలలో 347మందికి 338మంది, రెబ్బెన బాలికల పాఠశాలలో 273 మందికి 266మంది, ఆసిఫాబాద్ బాలుర పాఠశాలలో 528 మందికి 519మంది హాజరైనట్లు తెలిపారు. మొత్తం జిల్లా వ్యాప్తంగా 1495మందికి 1461మంది హాజరైనట్లు తెలిపారు. పరీక్షను ప్రత్యేకాధికారి ప్రశాంతి తనిఖీ చేశారు.

నేడు చెకుముకి టాలెంట్ టెస్ట్

ఆసిఫాబాద్ రూరల్, ఫిబ్రవరి 4: జిల్లా కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 8,9,10వతరగతి విద్యార్థులకు జిల్లా స్థాయి చెకుముకిపోటీలు నిర్వహించనున్నట్లు జనవిజ్ఞాన వేదిక అధ్యక్షుడు తిరుపతయ్య, ప్రధానకార్యదర్శి కృష్ణమాచార్యులు ఒకప్రకటనలో తెలిపారు. పాఠశాలలోని 8,9,10 తరగతుల నుంచి ఒక్కొక్కరు చొప్పున ముగ్గురిని గ్రూపుగా పంపించాలని కోరారు.

రేపు వినికిడి లోపం పిల్లలకు వైద్యశిబిరం

ఆసిఫాబాద్ రూరల్, ఫిబ్రవరి 4: జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలురపాఠశాలలో 0-18 సంవత్సరాల లోపు పిల్లలకు ఇయర్ నౌ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నామని జిల్లావైద్యాధికారి అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. వినికిడి లోపం గల విద్యార్థులు ఆధార్ కార్డు, సదరమ్ సర్టిఫికేట్‌తో హాజరు కావాలన్నారు.

కనీస వేతనం చెల్లించాలి

ఆసిఫాబాద్, ఫిబ్రవవరి 4: ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్నథర్డ్‌పార్టీకాంట్రాక్టు ఉద్యోగులైన శానిటేషన్, పేషంట్కేర్, సెక్యూరిటీ సిబ్బందికి కనీసవేతనం రూ.26వేలు చెల్లించాలని ఏఐటీయూసీనాయకుడు ఉపేందర్ డిమాండ్ చేశారు. ఈనెల16నజరిగే దేశవ్యాప్తసమ్మెను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలోమల్లేష్, అశోక్, మురళీ, ధన్‌రాజ్, రజిత, సాయి, భీమేష్, పుష్పలత పాల్గొన్నారు.

అక్రమ డిప్యూటేషన్ రద్దు చేయాలి

సిర్పూర్(టి), ఫిబ్రవరి 4: మండలకేంద్రంలోని పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల డిప్యూటేషన్‌ను రద్దుచేయాలని పీఆర్టీయూ మండలాధ్యక్షుడు లక్ష్మి నారాయణ, ప్రధానకార్యదర్శి పురుషోత్తం, రాష్ట్ర కార్యదర్శి జావెద్ ఒక ప్రకటనలోకోరారు. పాఠశాలలోనలుగురు ఉపాధ్యాయులు ఉండగా వారిలో ఒకరికి బెంగాళీ క్యాంపులో డిప్యూటేషన్ ఇవ్వడంతో బోధన ఇబ్బంది కలుగుతోందన్నారు. వెంటనే డిప్యూటేషన్‌ను రద్దు చేయాలని కోరారు.

భారతీయ మరాఠా మహాసంఘ్ జిల్లా కమిటీ

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 4: భారతీయ మరాఠా మహాసంఘ్ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, రాష్ట్ర యువఅధ్యక్షుడు బాజీరావ్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు. జిల్లా గౌరవఅధ్యక్షుడిగా దత్తు, అధ్యక్షుడిగా తులసీరాం, ఉపాధ్యక్షులుగా శ్రీకాంత్, దిలీప్, ప్రధాన కార్యదర్శిగా విలాస్‌ను ఎన్నుకున్నారు.



సింగరేణి కార్మికుడు రాజ్‌కుమార్‌కు అవార్డు

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 4: శ్రీరాంపూర్‌లోని ఆర్కే7గనికి చెందిన జాడి రాజ్‌కుమార్‌ను జూనియర్ చాంబర్‌ఆఫ్ ఇంటర్నేషనల్(జేసీఐ) అవార్డు వరించింది. సీసీసీలోని నర్సయ్య భవన్‌లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న రాజ్‌కుమార్‌కు అవుట్ స్టాండింగ్ గ్లోబల్ ఇంపాక్ట్ అవార్డును జేసీఐ జోన్-12 అధ్యక్షుడు గోవింద్ కనకని అందజేశారు. తనవృత్తి సింగరేణి కార్మికుడు అయినా సేవ్‌సాయిల్ పేరుతో వివిధకార్యక్రమాలు నిర్వహిస్తూ మొక్కలు నాటడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జేసీఐ జిల్లాశాఖ అధ్యక్షుడు ఆరుముళ్ల రాజు, వెంకటేష్, ఆర్‌టీవో వివేకానంద రెడ్డి, ఏఐటీయూసీ బ్రాంచ్‌కార్యదర్శి ఎస్‌కే బాజీసైదా పాల్గొన్నారు.

సింగరేణిలో రాజకీయ జోక్యం తగదు

కాసిపేట, ఫిబ్రవరి 4: సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగిపోవడంతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచికార్యదర్శి దాగం మల్లేష్ ఆదివారం ఒకప్రకటనలో తెలిపారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ కృషిఫలితంగా 146మంది జూనియర్ అసిస్టెంట్‌లు మైన్స్‌విభాగంలో యాజమాన్యం తీసుకుందన్నారు. అర్హులైన 400మందికి కారుణ్య నియామకాలు వెంటనే ఇవ్వాలని సీఎండీ బలరాంను కోరామన్నారు. ఆయన సానుకూలంగా స్పందించారన్నారు.

సీఐటీయూ ఐకే 1ఏ పిట్ కమిటీ

జైపూర్, ఫిబ్రవరి 4: శ్రీరాంపూర్‌లోని సీఐటీయూ కార్యాలయంలో ఆదివారం ఇందారం 1ఏగని సీఐటీయూ పిట్‌కమిటీని రాష్ట్ర అధ్యక్షుడు రాజారెడ్డి, బ్రాంచ్‌అధ్యక్షుడు బాలాజీ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. కార్యదర్శిగా సిరికొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా నవీన్, ఆర్గనైజర్‌గా కాదిర్‌భాష, ఏ,బీ,సీ,డీ రిలేల బాధ్యులుగా సంతోష్, శ్రీకాంత్,వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, సోషల్ మీడియా ఇన్‌చార్జీలుగా ప్రశాంత్, సుజిత్‌చంద్ర, సలహదారుగా అజయ్‌ను ఎన్నుకున్నారు.

ఆర్కే7 గనిని సందర్శించిన జడ్జి

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 4: శ్రీరాంపూర్‌లోని ఆర్కే7 గనిని మంచిర్యాల ప్రిన్సిపల్ సివిల్ జడ్జి సంపత్ కుమార్, చీఫ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రామ్ బ్రహ్మచారి, హైకోర్టు న్యాయవాది ప్రశాంత్ సందర్శించారు. వారితోపాటు గని రక్షణాధికారి రవిశంకర్ కార్మికులు చేపడుతున్న పనులను వారికి వివరించారు. రక్షణ చర్యలను తెలియజేశారు.

లక్ష్యానికి చేరువలో మందమర్రి ఏరియా



మందమర్రిలోని కేకే 5 గని

మందమర్రిటౌన్, ఫిబ్రవరి 4: ఆర్థిక సంవత్సరా(2023-24)నికి మందమర్రి ఏరియాకు 46లక్షల టన్నులు నిర్దేశించగా ఇప్పటివరకు 35లక్షల టన్నులు సాధించింది. ఏరియాలోని శాంతిఖని, కాసిపేట 1,2, ఆర్కే1ఏ, కేకే5, ఆర్కే ఓసీపీ, కేకే ఓసీపీలు ఉన్నాయి. ఇందులో కేకే5 గని, ఆర్కే ఓసీపీలు రోజువారీగా వందశాతం ఉత్పత్తిసాధిస్తూ రికార్డులు సాధిస్తున్నాయి. జనవరిలో కేకే5గని 108శాతం ఉత్పత్తి సాధించగా ఆర్కే ఓసీపీ 150శాతం సాధించింది. దీంతో ఈగనుల అధికారులు, ఉద్యోగులను జీఎం మనోహర్ అభినందించారు. మిగితా గనులు కూడా లక్ష్యం పూర్తి చేయడానికి అధికారులు ఉత్పత్తి సాధనకు కృషి చేస్తున్నారు. ఇంకా 11లక్షల టన్నులు సాధిస్తేఏరియా లక్ష్యం పూర్తి కానుంది. రెండునెలల సమయం ఉండడంతో బొగ్గు ఉత్పత్తి లక్ష్య సాధన కోసం జీఎం గనుల అధికారులకు సూచనలు సలహాలు ఇస్తూ ముందుకు సాగుతున్నారు. ఉత్పత్తి సాధనకు ప్రత్యేకంగా ప్రోత్సహక బహుమతులు ప్రవేశపెట్టడానికి అధికారులు యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి నుంచి మార్చి మొదటి వారంలోగా మిగిలిఉన్న లక్ష్యాన్ని సాధించి అదనపు ఉత్పత్తి సాధించడం కోసం ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు.

బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 4: సింగరేణిలో రాజకీయ జోక్యంఆగిపోవడం లేదని, గతంలో బీఆర్ఎస్‌ప్రభుత్వం, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కలుగజేసుకుంటున్నాయని ఏఐటీయూసీ ఉపప్రధాన కార్యదర్శులు కె వీరభద్రయ్య, ముష్కెసమ్మయ్య, బ్రాంచ్‌కార్యదర్శి ఎస్‌కె బాజీసైదా ఆరోపించారు. నస్పూర్-శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడారు. అపాయింట్‌మెంట్ లెటర్లు హైదరాబాద్‌కు వచ్చి తీసుకోవాలనడం సరికాదన్నారు. ఎస్‌ఎల్‌పీ పదోన్నతిపత్రాలు సైతం అక్కడే తీసుకోవాలనడం విడ్డూరంగా ఉందన్నారు. యాక్టింగ్‌చేసే వారుసైతం ఎమ్మెల్యేల పేరు చెప్పి సర్ఫేస్‌లో డిప్యూటేషన్‌పైపనిచేస్తున్నారని చెప్పారు. గుర్తింపుసంఘంగా గెలిచినప్పటికీ యాజమాన్యం, ఆర్‌ఎల్‌సీధ్రువీకరణ పత్రం అందించలేదని ఆవేదన వ్యక్తంచేశారు. మల్టీడిపార్ట్‌మెంటల్ సమావేశాలకు గుర్తింపుసంఘమైన తమను ఆహ్వానించకపోవడం సరికాదన్నారు. సమావేశంలో నాయకులు మోత్కూరి కొమురయ్య, అఫ్రోజ్, మల్లికార్జున్, రాంచందర్, నగేష్, సదానందం, రాజయ్య పాల్గొన్నారు.

బీఎంఎస్‌లో చేరిన నాయకులు

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 4: శ్రీరాంపూర్ ఏరియాలో వివిధ హోదాలలో పనిచేసిన కార్మిక నాయకులు చాట్లఅశోక్, కట్ట ఈశ్వరాచారి, తదితరులు ఆదివారం బీఎంఎస్ యూనియన్‌లో చేరారు. కొత్తగూడెంలోని బీఎంఎస్ భవన్‌లో కార్పొరేట్ ఏరియాఉపాధ్యక్షుడు జీవి కృష్ణారెడ్డి అధ్యక్షతన చేరికలకార్యక్రమం నిర్వహించగా, ముఖ్యఅతిథులుగా జేబీసీసీఐ, సీపీఆర్ఎంఎస్-ఎన్ఈ బోర్డుసభ్యుడు పి మాధవనాయక్, ఎస్‌సీకేఎంఎస్ ప్రధానకార్యదర్శి టిఎస్ పవన్‌కుమార్ హాజరయ్యారు. బీఎంఎస్ కార్మికహక్కులను కాపాడుతోందని, అందుకే యూనియన్‌లో చేరామని తెలిపారు.

దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 4: ఈ నెల 16న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామెర గట్టయ్య, ప్రధానకార్యదర్శి మిట్టపల్లి కుమారస్వామి కోరారు. ఆదివారం శ్రీరాంపూర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక, కర్షక, రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని, వాటిని తమ యూనియన్ పక్షాన ఖండిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా అన్ని యూనియన్లు కలిసి చేపట్టే సమ్మెను సింగరేణి కార్మికులు విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో వర్కింగ్‌ప్రెసిడెంట్ ఠాకూర్ జైపాల్‌సింగ్, రాష్ట్ర ప్రచారకార్యదరిశ గోళ్ల అంజన్న, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సింగరేణిలో రాజకీయ జోక్యం అవసరం లేదు

● ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి అక్బర్ అలీ

రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 4: సింగరేణిలో రాజకీయజోక్యం అవసరం లేదని ఏఐటీయూసీ కేంద్రకార్యదర్శి అక్బర్‌అలీ అన్నారు. ఆదివారం సాయంత్రం రామకృష్ణాపూర్ ఓసీపీపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణిలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ రాజకీయ జోక్యంపెరగడంతో కార్మికులు ఇబ్బందులు పడ్డారని మార్పుకోరుతూ కార్మికులు, ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకుంటే వారు కూడా సంస్థను రాజకీయాంగా వాడుకోవడానికి చూస్తున్నారని అన్నారు. ఎన్నికల కోడ్ కారణంగా సంస్థలో నిలిచిపోయిన 600మంది డిపెండెంట్, టెక్నికల్, పారామెడికల్ కార్మికులకు సంబంధించిన అపాయింట్‌మెంట్ ఆర్డర్‌లను కార్మికులకు అందించకుండా హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలో మంత్రుల చేతుల మీదుగా ఆర్డర్‌లు అందిస్తామని ఆదేశాలు ఇవ్వడం సరికాదని మండిపడ్డారు. సంస్థలో ఉన్న నిబంధలను తుంగలో తొక్కడం సరికాదన్నారు. గుర్తింపు సంఘం హోదాను ఇవ్వకుండా జాప్యం చేస్తూ కేవలం రాష్ట్ర ప్రభుత్వం వద్ద మన్ననలను పొందేందుకు సీఎండీ వ్యవహరిస్తున్నారన్నారు. సింగరేణిలో కోలిండియా నిబంధలను పాటించకుంటే యూనియన్ తరుపున ఆందోళను చేయడం తప్పదని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు, లింగయ్య, వాజీర్ తదితరులు పాల్గొన్నారు.

సదా మీ సేవలో ఆంధ్రజ్యోతి

అ చిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి
చందాదారులు/సంవత్సర చందాదారులుగా చేరాలనుకుంటూన్నారా!
అయితే దిగువ పేర్కొన్న ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు
మా సిబ్బంది తక్షణం వచ్చి మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు.

పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం
ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు.
మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు.

కుమ్రం భీం ఆసిఫాబాద్ : 84639 54674
C.O : 99854 11276
ఇట్లు: బ్రాంచ్ మేనేజర్

రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒకరు మృతి

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 4: మండలంలోని డబ్బా గ్రామశివారులో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో అమ్మక్కపేట గ్రామానికి చెందిన ఎలాలా రవికాంత్ రెడ్డి(45) మృతిచెందినట్లు ఎస్‌ఐ ఉమాసాగర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలప్రకారం అమ్మక్కపేటకు చెందిన రవికాంత్‌రెడ్డి బైక్‌పై డబ్బ నుంచి అమ్మక్కపేటకు వెళ్తున్నాడు. డబ్బ గ్రామానికి చెందిన గరికే ప్రసాద్ బైక్‌పై గ్రామశివారు నుంచి ఎదురుగావస్తూ రెండుద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ఇద్దరికి తీవ్రగాయాలైనట్లు తెలిపారు. గమనించిన స్థానికులు క్షతగాత్రులను ఆసుపత్రికితరలిస్తుండగా మార్గమాధ్యలో రవికాంత్‌రెడ్డి మృతిచెందాడు. ప్రసాద్‌కు తీవ్రగాయాలు కాగా నిజామాబాద్ ఆసుపత్రి తరలించినట్లు తెలిపారు. రవికాంత్‌రెడ్డికి ఇద్దరుకొడుకులు, భార్య ఉన్నారు. కుటుంబసభ్యుల ఫిర్యాదుమేరకు కేసునమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

మళ్లీ పలు రైళ్లు రద్దు

కాగజ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 4: కాగజ్‌నగర్-ఖాజీపేట మధ్య జరుగుతున్న మూడో రైల్వేట్రాక్, తదితర పనుల కారణంగా పలు రైళ్లను రద్దుచేశారు. కాగజ్‌నగర్ మీదుగా ఢిల్లీ, నాగ్‌పూర్, హైదరాబాద్, వరంగల్, ఖాజీపేట వైపు నడిచే పలు రైళ్లు రద్దు చేస్తూ ఆదేశాలు వచ్చాయని కాగజ్‌నగర్ రైల్వే చీఫ్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ కైలాష్ తెలిపారు. ఈనెల 5నుంచి 11వరకు కాగజ్‌నగర్ ఎక్స్‌ప్రెస్, ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రద్దయ్యాయి. అలాగే భాగ్యనగర్ ఎక్‌ప్రెస్ కాగజ్‌నగర్ నుంచి కాకుండా కేవలం సికింద్రాబాద్-ఖాజీపేట, తిరిగి ఖాజీపేట-సికింద్రాబాద్ వరకే నడుస్తుందని పేర్కొన్నారు. ఈనెల 12నుంచి 28వరకుకూడా చెన్నై, ఢిల్లీ వైపు ప్రయాణించే సూపర్‌ఫాస్ట్ రైళ్లు రద్దుకాగా, మరికొన్నింటిని దారి మళ్లించినట్లు ఆయన పేర్కొన్నారు. సిర్పూర్-కరీంనగర్ పుష్‌పుల్, ఖాజీపేట-సిర్పూర్(రామగిరి), కాగజ్‌నగర్-సికింద్రాబాద్ (కాగజ్‌నగర్ ఎక్స్‌ప్రెస్), కోర్బా-కోచివెల్లి, యశ్వంతాపూర్-జబల్‌పూర్, గోరఖ్‌పూర్-యశ్వంతాపూర్, లక్నో-చెన్నై(లక్నోఎక్స్‌ప్రెస్), మాతావైష్ణోదేవి-మద్రాస్ ఎక్స్‌ప్రెస్, కాజీపేట-పుణె, కన్యాకుమారి-బనారస్, సికింద్రాబాద్-రక్సోల్, హైదరాబాద్-రక్సోల్ ఎక్స్‌ప్రెస్‌లు ఫిబ్రవరి28వరకు పూర్తిగా రద్దుచేసినట్లు సౌత్ సెంట్రల్ రైల్వే ప్రకటించింది. గత డిసెంబరు 19నుంచి జనవరి13 వరకు కూడా రైళ్లను రద్దు చేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. తిరిగి ప్రస్తుతం మళ్లీ రద్దు చేశారు. అలాగే గోరఖ్‌పూర్-యశ్వంతాపూర్, గోరఖ్‌పూర్-సికింద్రాబాద్, న్యూఢిల్లీ-హైదరాబాద్, సికింద్రాబాద్-ధన్‌పూర్, అహ్మదాబాద్-మద్రాసు, న్యూఢిల్లీ-మద్రాస్, రక్సోల్-హైదరాబాద్ రైళ్లను దారి మళ్లించినట్లు రైల్వే సీసీఐ కైలాష్ వివరించారు.

అధికారం పోవడంతో బీఆర్‌ఎస్‌కు మతి తప్పింది: డీసీసీ అధ్యక్షుడు

ఆసిఫాబాద్ రూరల్, ఫిబ్రవరి 4: పదేళ్లుగా అధికారంలో ఉండి ఒకేసారి అధికారం కోల్పోయిన బీఆర్‌ఎస్ నాయకులకు మతి తప్పిందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ ఆరోపించారు. ఇంద్రవెల్లి సభపై బీఆర్‌ఎస్ నాయకులు చేసిన ఆరోపణలకు కౌంటర్ ఇస్తూ విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ దొరలగడీల నుంచివచ్చిన ఆదేశాలతో స్థానిక నాయకులు మాట్లాడుతున్నార న్నారు. ఎన్నికలకు ముందు ఇంద్రవెల్లిలో పీసీసీ హోదాలో రేవంత్‌రెడ్డి మొదటిసభ నిర్వహించి విజయం సాధించారన్నారు. విధ్వంసమైన తెలంగాణ పునర్నిర్మించడానికే ముఖ్య మంత్రి అయిన తరువాత మొదటిసభ అక్కడే ప్రారం భించార న్నారు. దానికి చరిత్రను చూపడం వారి చేతగాని తనానికి నిదర్శనంఅన్నారు. తాము అధికారంలోకి వచ్చి 55రోజులు మాత్రమే పూర్తైందని ఇచ్చిన 6గ్యారంటీల్లో ఇప్పటికే రెండు అమలు చేసిన విషయాన్ని ప్రతిపక్షాలు మరువకూడదన్నారు. మంత్రి సీతక్కపై కోవ లక్ష్మి మాట్లాడిన విధానం సరైంది కాదన్నారు. గతంలో ఎమ్మెల్యే సక్కు కాంగ్రెస్‌నుంచి గెలిచిన ప్పుడు ఎటువంటి బందోబస్తు ఉందో అతనికి గుర్తు లేదా అని ప్రశ్నించారు.

జిల్లాకు మంజూరయ్యే అభివృద్ధి నిధులు సగం జిల్లాఇన్‌చార్జి ఆధ్వర్యంలో ఉంటాయన్నారు. మిగితా సగం స్థానిక ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఉంటాయని దీనిలో ఎవరు కలగజేసుకునే పరిస్థితి లేదన్నారు. ఇది ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు తెలిసి కూడా అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు అనీల్‌గౌడ్, వసంత్‌రావు, శ్యాం, ఆసిఫ్ అలీ, సుదర్శన్‌గౌడ్, చరణ్, జమీర్, రాజేంద్రకుమారి, కళావతి, మంగ, రఫీక్, జావీద్, శ్రీను, కాశయ్య, మహేష్, అసద్,శివరాం తదితరులు పాల్గొన్నారు.

గడ్డివాము దగ్ధం

భీమారం, ఫిబ్రవరి 4: మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఆదివారం మధ్యాహ్నం గాలిపెల్లి మహేష్‌కు చెందిన మూడు ట్రాక్టర్ల గడ్డివాము ప్రమాదవశాత్తు దగ్ధమైంది. బాధితుడు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మహే ష్ ఇంట్లో పిండి వంటలను చేసుకుని కట్టెలకున్న నిప్పులను ఆర్పివేసి గడ్డివాము సమీపంలో పెట్టగా అందులో ఉన్న కొన్ని నిప్పు రవ్వలు లేచి గడ్డివాముపై పడడంతో దగ్ధమైందని తెలిపారు. స్థానికులు గ్రహించి మంటలను ఆర్పివేశారు. సుమారు రూ. 10 వేల నష్టం జరిగిందని, తనను ప్రభుత్వం ఆదుకోవాలని కోరాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

ఏసీసీ, ఫిబ్రవరి 4: మంచిర్యాల పట్టణంలోని వేముల బస్తీకి చెందిన చంబోజుల పోచయ్య (38) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. కూలీ చేసుకుని జీవనం సాగించే పోచయ్యకు భార్య, ఇద్దరు కొడుకులు ఉన్నారు. నాలుగేళ్ళుగా ఫిట్స్‌తో బాధపడుతున్న పోచయ్య శనివారం సాయంత్రం మద్యం సేవించి భార్యతో గొడవపడ్డాడు. ఈ క్రమంలో భార్య నెట్టివేయడంతో కిందపడ్డాడు. అదే సమయంలో ఫిట్స్ రావడంతో కుటుంబీకులు వెంటనే ఆసు పత్రికి తరలించగా చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందాడు. మృతుడి సోదరుడు తిరుపతి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ రాజేందర్ తెలిపారు.

కానిస్టేబుల్ సస్పెన్షన్

రాయికల్, ఫిబ్రవరి 4: రాయికల్ పోలీస్‌స్టేషన్‌లో పని చేస్తున్న కానిస్టేబుల్ మహేందర్ సస్పెన్షన్‌కు గురయ్యారు. లంచం కోసం వేధిస్తున్నారనే ఆరోపణలతో ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ ఆయనను సస్పెండ్ చేశారు. రాయికల్ పోలీస్‌స్టేషన్‌లో మహేందర్ కోర్టు విధులు నిర్వర్తిస్తుంటారు. కానిస్టేబుల్ మహేందర్ ఓ కేసు విషయంలో తరచూ డబ్బులు అడుగుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అల్లీపూర్ గ్రామానికి చెందిన రమేష్ ఎస్పీకి ఫిర్యాదు చేశాడు. పూర్తి ఆరాధాలు సమర్పించాడు. దీనిపై విచారణ చేసిన ఎస్పీ మహేందర్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.






















అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్

రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 4: అబద్ధపు హామీలతో కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిందని, రెండు నెలల కాలంలోనే ప్రభుత్వంపై ప్రజలు విమర్శలు చేస్తున్నారని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ఆరోపించారు. ఆదివారం క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో చెన్నూర్ నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే రుణమాఫీ, రూ.4వేల పింఛన్, రూ.500 గ్యాస్, మెగా డీఎస్సీ, జాబ్ క్యాలెండర్ అంటూ ప్రకటించిన రేవంత్‌రెడ్డి ఇప్పటి వరకు ఏ ఒక్క హామీ నెరవేర్చకుండ బీఆర్ఎస్‌పై విరుచుకుపడటం సిగ్గుచేటన్నారు. కేసీఆర్‌ను విమర్శించే నైతిక హక్కు సీఎం రేవంత్‌రెడ్డికి, మంత్రులకు, ఎమ్మెల్యేలకు లేదన్నారు. ప్రజలు బీఆర్ఎస్ ప్రతిపక్ష పాత్ర ఇచ్చారని, ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే వరకు ప్రజాక్షేత్రంలో పోరాటాలు చేస్తామన్నారు. రేవంత్‌రెడ్డి దిగజారుడు మాటలు మాట్లాడడం సరికాదన్నారు. ప్రభుత్వాన్ని కూల్చే ఆలోచన బీఆర్ఎస్‌కు లేదన్నారు.

రైతుబంధు రెవెన్యూ మంత్రి చేతుల్లోకి

రైతుబంధు డబ్బులు దారి మళ్లించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మండిపడ్డారు. గత ప్రభుత్వంలో విడుదలైన రూ.7,700 కోట్లు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రాఘవ కన్‌స్ట్రక్షన్‌కి తరలించి రైతుల నోట్లో మన్ను కొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను ఏమనాలో అర్థం కావడం లేదన్నారు. అదే విధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పక్కన పెట్టుకుని దుర్మార్గపు పాలన చేస్తుందన్నారు. కుటుంబ పాలన అంటూ బీఆర్ఎస్‌పై మండిపడిన కాంగ్రెస్ నాయకులు వివేక్, వినోద్‌లు పెద్దపల్లి ఎంపీ సీటు కోసం ఏకంగా తనయుడినే బరిలోకి దింపుతున్నారని, ఈ విషయాన్ని ప్రజాక్షేత్రంలో చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగులకు 77 శాతం ఫిట్‌మెంట్ అందించిన సంతృప్తి చెందలేదని, లక్ష అరవై వేలకు పైగా ఉద్యోగాలు అందించిన బీఆర్ఎస్‌పై కేసీఆర్ ప్రభుత్వం తప్పడు ప్రచారాలు చేసి గద్దెనెక్కిందని ప్రజలు అన్ని గమనిస్తున్నారన్నారు. కేసీఆర్ ప్రభుత్వ పాలన, సంక్షేమ పథకాల విషయంలో సరైన సఖ్యతగా వ్యవహరించక, అంతర్గత వైఫల్యాలు అంటూ చెప్పుకోవడం సరికాదన్నారు. పార్టీ ఆదేశాల మేరకు అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధైర్య పడాల్సిన అవసరం లేదని, కోట్లాడి తెచ్చుకున్న రాష్ట్రాన్ని కాపాడాలంటే రానున్న ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. భీమారం గ్రామానికి చెందిన బానోత్ రఘుపతి నాయక్ కుటుంబ సభ్యులకు రూ.2 లక్షల ఇన్సూరెన్స్ చెక్కును అందించారు. మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, ఎమ్మెల్సీ దండె విఠల్, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్, నాయకులు బోడ జనార్దన్, పట్టణ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, సంపత్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీల్లో బహుమతి


బ్రహ్మానందం చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న కీర్తన

హాజీపూర్, ఫిబ్రవరి 4: హాస్యబ్రహ్మ బ్రహ్మానందం జన్మదినం పురస్కరించుకుని హన్మకొండ సాగంటి ఆర్ట్ అకాడమీ వారు జాతీయ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో పెద్దంపేట్ గ్రామానికి చెందిన మేడారపు కీర్తన డ్రాయింగ్ విభాగంలో ద్వితీయ బహుమతి సాధించింది. ఆదివారం హైద్రాబాద్‌లోని బ్రహ్మానందం స్వగృహంలో జరిగిన బహుమతి ప్రదానోత్సవంలో అకాడమీ చైర్మన్ సాగంటి మంజుల, కళాయజ్ఞ శేషబ్రహ్మాంల సమక్షంలో బహుమతిని అందుకున్నారు. బహుమతి సాధించిన కీర్తనను దొనబండ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హన్మాండ్లు, డ్రాయింగ్ మాస్టర్ మాదరబోయిన మూర్తి, ఉపాధ్యాయులు అభినందించారు.

ఎంపీ టికెట్ కోసం దరఖాస్తు

దండేపల్లి, ఫిబ్రవరి 4: అదిలాబాద్ పార్లమెంట్ ఎస్టీ రిజర్వ్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం ఆల్లీపూర్ గ్రామ పంచాయతీ పరిధి గొల్లగూడకు చెందిన కొట్నాక తిరుపతి దరఖాస్తు చేశారు. ఆదివారం హైదరాబాద్ గాంధీ భవన్‌లో అదిలాబాద్ పార్లమెంట్ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ప్రస్తుతం కొట్నాక తిరుపతి ఏఐసీసీ నేషనల్ కోఆర్డినేటర్ ఆదివాసి విభాగానికి పని చేసున్నారు. గతంలో రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్రలో పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రభుత్వం


పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 4: రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తోందని చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు. ఆదివారం క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎంఆర్ గార్డెన్‌లో పద్మశాలి సంక్షేమ సంఘం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో మాట్లాడారు. క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో పద్మశాలి సంఘం కమ్యూనిటీ హాల్, మార్కండేయ గుడి నిర్మాణానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలతో పాటు, పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేయనున్నారని తెలిపారు. ప్రభుత్వాన్ని విమర్శించే నాయకులకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. అనంతరం మార్కేండేయ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. జిల్లాకు కొండ లక్ష్మణ్ బాపూజీ పేరు ప్రస్తావన రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లను న్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా క్యాలెం డర్‌ను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే తనయుడు వంశీకృష్ణ, జిల్లా అధ్యక్షుడు గాదే బాపు, క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడు వనం సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి తిరుపతి, సభ్యులు మల్లేష్, బూర సారంగ పాణి, ఇప్పకాయల లింగయ్య పాల్గొన్నారు.

మొదలైన సమ్మక్కసారలమ్మ మొక్కులు


బెల్లంతో భక్తుల తులాభారం

మందమర్రిటౌన్, ఫిబ్రవరి 4: సమ్మక్క సారలమ్మ మొక్కులు ప్రారంభమయ్యాయి. ఈ నెల 21 నుంచి 24 వరకు ములుగు జిల్లాలో జరిగే జాతర సందర్భంగా మేడారం వెళ్లేవారు నివాసాల్లో మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీ. ఆదివారం మందమర్రి మార్కెట్‌లో బెల్లం తులాభారం చేయించుకోవడానికి దుకాణాల వద్దకు వచ్చారు. భక్తులు ముందుగా తరాజులకు పూజలు చేసి తులాభారం చేయించుకున్నారు. మేకలను, కోళ్లను బలిచ్చి బంధువులు, మిత్రులకు భోజనాలు పెట్టారు. కోళ్లకు, మేకలకు గిరాకీ పెరిగింది.

కాసిపేట వాసికి అవార్డు


అవార్డు అందుకుంటున్న సాయిరామాచార్యులు

కాసిపేట, ఫిబ్రవరి 4: మండల కేంద్రానికి చెందిన భూంపెల్లి సాయిరామాచార్యులుకు వాస్తు జ్యోతిష్య పురోహిత రంగంలో విశేష ప్రతిభ కనబర్చినందుకు నంది అవార్డు వరించింది. ఆదివారం వరంగల్‌లో యువ చైతన్య వెల్ఫేర్ సొసైటీ, తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో సభ్యులు సాయిరామాచార్యులుకు నంది అవార్డును అందించారు. అవార్డు రావడంపై స్థానికులు, కుటుంబీకులు ఆనందం వ్యక్తం చేశారు.

రక్తదానం

హాజీపూర్, ఫిబ్రవరి 4 :ముల్కల్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గోనె సతీష్‌రావు జన్మదినాన్ని పురస్కరించుకుని ఆదివారం కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త గడ్డం కుమార్ యాదవ్ రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

సర్పంచులతోనే గ్రామాల అభివృద్ధి

జైపూర్, ఫిబ్రవరి 4: సర్పంచులతోనే గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందని ఎంపీడీవో సత్యనారాయణ పేర్కొన్నారు. ఆదివారం రైతువేదికలో సర్పంచులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ గోదారి రమాదేవి, ఎంపీవో అనిల్, అధికారులు హాజరై సర్పంచులను సన్మానించారు. వారు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల పదవీ కాలంలో సర్పంచులు చేసిన అభివృద్ధిని కొనియాడారు. సర్పంచులు అధికారులను సన్మానించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ విద్యాసాగర్‌రావు, ఈజీఎస్ ఏపీవో బాలయ్య, కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది, పాల్గొన్నారు.

కాసిపేట: ఆదివాసీ సర్పంచులను దేవాపూర్‌లో తుడుందెబ్బ నాయకులు సన్మానించారు. మండల గౌరవాధ్యక్షుడు ఆత్రం జంగు మాట్లాడుతూ ఆదివాసీ గ్రామాల్లో సర్పంచులు విశేషమైన సేవలందించారని తెలిపారు. అభివృద్ధి పనులు చేశారని, మున్ముందు ఇలాగే అభివృద్ధి చేయాలన్నారు. మాజీ సర్పంచులు ఆడె జంగు, పెంద్రం కవిత, పెంద్రం రాజు, కుడిమేత లక్ష్మీలను సన్మానించారు. సంద్ర భూమయ్య, కిషన్, కొమ్ముల బాపు, నాగేశ్వర్‌రావు, సూరు పాల్గొన్నారు.

మందమర్రిరూరల్: పొన్నారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచు సంకె లక్ష్మీశ్రీనివాస్, ఉపసర్పంచు వాలా రవీందర్‌రావు, వార్డు సభ్యులను సన్మానించారు. ఈద లింగయ్య పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతు చేయకపోతే దశలవారీగా ఆందోళనలు


వినతిపత్రం అందజేస్తున్న గిరిజన సంఘాల నాయకులు

వాంకిడి, ఫిబ్రవరి 4: మండలంలోని గణేష్ పూర్ నుంచి సోనాపూర్ గ్రామంవరకు డీబీఎల్ కంపెనీ యజమాన్యం రోడ్డు మరమ్మతులు చేయ కపోతే దశలవారీగా ఆందోళనలు చేపడు తామని గిరిజన ఆదివాసీసంఘాల నాయకులు హెచ్చరిం చారు. ఆదివారం బండార రైతువేదికలో ఆదివాసీ సంఘాల నాయకుల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహారాష్ట్ర సరిహద్దు నుంచి నిర్మిస్తున్న నాలుగు వరుసలరోడ్డు పనులకు సోనాపూర్ గ్రామం నుంచి మొరం మట్టిలోడ్‌తో లారీలు నడపడం వల్ల రోడ్డు గుంతలుపడి కంకరతేలి నడవలేని పరిస్థితి ఉందన్నారు. చెడిపోయిన రోడ్డుకు మరమ్మతులు చేయిస్తామని ఎన్‌హెచ్‌ఐ అధికారులు లిఖితపూర్వకంగా రాసి ఇచ్చారని అన్నారు. అయితే రోడ్డునిర్మాణం పూర్తవుతున్నా ఇప్పటివరకు మరమ్మతులు పనులు చేపట్టలేదని వాపోయారు. డీబీఎల్, ఎన్‌హెచ్ఏ1 అధికారులు వెంటనే రోడ్డుమరమ్మతులు చేపట్టాలని డిమాండ్‌చేశారు. అనంతరం మాజీసర్పంచ్ అయ్యూబ్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులుభీంరావు, మారుతి, దేవ్‌రావు, చందానసావు, సర్పంచ్ అయూబ్, మారు, తాను,రాజు తదితరులు పాల్గొన్నారు.

జేసీఐ సేవలు మరింతగా విస్తరించాలి

● రాష్ట్ర స్థాయి విశిష్ట ప్రతిభ అవార్డుల అందజేత


వివిధ రంగాల్లో సేవలందించిన సన్మాన గ్రహీతలతో జేసీఐ నిర్వాహకులు

నస్పూర్/శ్రీరాంపూర్, ఫిబ్రవరి 4 : జూనియర్ ఛాంబర్ ఇంటర్ నేషనల్ స్వచ్ఛంద సంస్థ(జేసీఐ) సేవలను మరింతగా విస్తరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురువక్తలు అన్నారు. మంచిర్యాల మూడవ ఇన్‌స్టాలేషన్ ప్రోగ్రాం సమావేశం స్థానిక నర్సయ్యభవన్‌లో ఆదివారం జేసీఐ అధ్యక్షుడు అరుముళ్ల రాజు అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅథితిగా మంచిర్యాల ఆర్డీవో వివేకానంద రెడ్డి, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి వెంకటరమణ హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యతకు, నాయకత్వానికి ఎంతోమంది వ్యాపారవేత్తలను తయారుచేసిన సంస్థ అని కొనియాడారు. సమావేశంలో వివిధరంగాల్లో సేవలు అందించిన సాంఘికసేవకులు, ప్రభుత్వ, సింగరేణి ఉద్యోగులు, వ్యాపారులు, కవులు, రచయితలు, కళాకారులు, జర్నలిస్టులు తదితర విభాగాల్లోని 60మందికి రాష్ట్రస్థాయి విశిష్ట ప్రతిభ అవార్డులను, మోమెంటోలతోపాటు ఘనంగా సన్మానించి సత్కరించారు. అనంతరం 2024జేసీఐ నూతన కమిటీని ప్రకటించగా వారందరూ ప్రమాణ స్వీకారం చేశారు. జేసీఐ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన డాక్టర్ వెంకటేశ్ పాలకులకు అరుముళ్ళ రాజు బాధ్యతలను అప్పగించారు. సమావేశంలో జేసీఐ జోన్ ప్రెసిడెంట్ గోవింద్ కనకని, జోన్ జడ్ విపి ఆయుష్ సరోగి, గెస్ట్ ఆఫ్ హానర్ కంపటి అనిల్ కుమార్ జేసీఐ సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సమావేశాన్ని విజయవంతం చేయాలి

వాంకిడి, ఫిబ్రవరి 4: ఆసిఫాబాద్ జిల్లాకేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఈనెల6న నిర్వహిస్తున్న విస్తృత స్థాయి సమావేశానికి కార్యకర్తలు అధికసంఖ్యలో హాజరై విజ యవంతం చేయాలని జడ్పీటీసీ అజయ్‌కుమార్ కోరారు. ఉదయం 10గంటలకు జరిగే ఈ సమావేశానికి మాజీమంత్రి సిద్ధిపేట శాసనసభ్యుడు తన్నీరు హరీష్‌రావు హాజరవుతున్నా రన్నారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్య హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

పాండురంగ స్వామి ఆలయ వార్షికోత్సవం

కౌటాల, ఫిబ్రవరి 4: మండలంలోని తాటిపల్లి శివారులో గల వార్ధా, ప్రాణహిత నదుల మధ్య కుర్దా(డెల్టా) ప్రాంతంలోని శివసిద్ధి హనుమాన్ ఆలయంలోని పండరి నాథ పాండురంగస్వామి, రుక్మిణదేవి ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకం, నవగ్రహ పూజ, హోమం, మహాప్రసాద పంపిణీ కార్యక్రమాలు నిర్వహిం చారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు దత్తు, ఉపాధ్య క్షుడు ప్రవీణ్, సభ్యులు వాసు, మనిరాం, బిక్కాజీ, నాగో రామ్, హనుమంతు, గోవింద్‌రావ్, పూజారి నారాయణ్ తదితరులు పాల్గొన్నారు.

11న బహిరంగ సభ

● విజయవంతం చేయాలి: సీఐటీయూ


మాట్లాడుతున్న సీఐటీయూ నాయకుడు శ్రీనివాస్

బెజ్జూరు, ఫిబ్రవరి 4: ఈనెల 16న దేశవ్యాప్త సమ్మెలో భాగంగా 11న కాగజ్‌నగర్‌పట్టణంలో నిర్వహించే సన్నాహక బహిరంగసభను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లాకార్యదర్శిశ్రీనివాస్ కోరారు. ఆదివారం మండలకేంద్రంలోని రైతువేదికలో ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలను నిరసిస్తూ 16వతేదీన భారత్‌బంద్ నిర్వహించాలని ట్రేడ్‌యూనియన్స్, ఉద్యోగ సంఘాలు, అఖిలభారత ఫెడరేషన్లు, సంయుక్తకిసాన్‌మోర్చా అఖిల భారత స్థాయిలో నిర్ణయించారన్నారు. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనికోరారు. సమావేశంలో నాయకులు స్వప్న, ఆర్‌స్వప్న, తిరుపతమ్మ, బాయక్క,సువర్ణ,సునీత,సుజాత పాల్గొన్నారు.

విద్యార్థిని గురుకులంలో చేర్పించిన ప్రిన్సిపాల్

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 4: కొద్ది రోజులుగా పాఠశాలకు హాజరు కాకుండా ఇంట్లోనే ఉంటూ తనచదవును నిర్లక్ష్యంచేస్తున్న విద్యార్థిని ఆదివారం గురుకులం ప్రిన్సిపాల్ స్వయంగా విద్యార్థి ఇంటికివెళ్లి గురుకులానికి తీసుకొచ్చాడు. జిల్లాకేంద్రంలోని పీటీజీ గురుకులంలో 10వ తరగతి చదువుతున్న మండలంలోని రౌటసంకెపల్లి గ్రామానికి చెందిన వంశీ సంక్రాంతి సెలవులకు ఇంటికి వెళ్లి పాఠశాలకు తిరిగి రాకపోవడంతో ఆదివారం ప్రిన్సిపాల్ సురేష్ స్వయంగా విద్యార్థి ఇంటికి వెళ్లి అతని తల్లిదండ్రులతో మాట్లాడి తిరిగి గురుకుల పాఠశాలకు తీసుకువచ్చాడు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు అనేక కారణాలతో తమ చదువును నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల చదువులపై నిర్లక్ష్యం చేయకుండా బడికి పంపించాలని అన్నారు.


చిక్కిందా చేప!

కౌటాల, ఫిబ్రవరి 4: మండలంలోని ముత్తంపేట గ్రామంలోని చెరువులో నీళ్లు తగ్గిపోవడంతో ఆదివారం గ్రామస్థులు చేపలు పట్టేందుకు వలలు, జాలీలతో రావడంతో సందడి నెలకొంది. ఊరికి ఆనుకుని ఉన్న చెరువులో నీళ్లు చాలా తగ్గాయి. దీంతో గ్రామస్థులు ఉదయం పిల్లలతో వచ్చి చేపలు పట్టుకున్నారు. పెద్దవారు వలలతో చేపలు పట్టగా చిన్నారులు తమ చేతుల్లో చేపలను పడుతూ ఎంజాయ్ చేశారు.


చెరువులో చేపలు పడుతున్న గ్రామస్థులు

మూడు కిరాణా దుకాణాల్లో చోరీ

వాంకిడి, ఫిబ్రవరి 4: మండలకేంద్రంలోని మూడు దుకాణాల్లో శనివారం గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడి రూ.39,600 నగదును దొంగలించారు. వాంకిడి ఎస్సై సాగర్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన ఖాన్ ట్రేడర్స్‌తోపాటు షేక్‌సలావుదిన్, మండోకర్ విలాస్ శనివారం రాత్రి రోజూవారిగా దుకాణాలు మూసివేసి ఇంటికి వెళ్లి పోయారు. ఆదివారం ఉదయం వచ్చి దుకాణాలు తెరిచి చూడగా తాళాలు పగులగొట్టి షట్టర్‌లు తీసి ఉన్నాయి. దుకాణాల ముందు ఉన్న సీసీకెమెరాలను తొలగించిన దొంగలు షటర్ తాళాలు పగులగొట్టి లోనికి వెళ్లినట్లు తెలిపారు. లతీఫ్‌ఖాన్‌కు దుకాణం నుంచి రూ.30వేలు, సలావుద్దిన్ దుకాణం నుంచి రూ.8వేలు, మండోకర్ విలాస్‌కుచెందిన దుకాణం నుంచి రూ.1600 నగదును దొంగలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరపుతున్నట్లు ఎస్సై సాగర్ తెలిపారు.



బాబోయ్ శునకాలు

- వీధి కుక్కల స్వైర విహారం
- నెల రోజుల్లో 102 మందిపై దాడులు
- భయాందోళనలో ప్రజలు



కాసిపేట, ఫిబ్రవరి 4: శునకాలు ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నాయి. బడికి వెళ్లే విద్యార్థులు, బైక్‌లపై వెళ్తున్న వారిపై కుక్కలు దాడి చేస్తున్నాయి. జిల్లాలో నెల రోజుల వ్యవధిలో 102 మందిపై కుక్కలు దాడి చేశాయంటే వాటి స్వైర విహారం అర్థం చేసుకోవచ్చు. కుక్కల బారి నుంచి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

కుక్క కరవడం వల్ల వైరస్ చాలా కాలం జీవించి ఉంటుందని వైద్యులు పేర్కొంటున్నారు. వీలైనంత త్వరగా కుక్క కరిచిన చోట నీరు గాయాన్ని చేతితో తాకకుండ ధారగా పోయాలి. అనంతరం పొడి గుడ్డతో తుడిచి యాంటీ సెప్టిక్ లోషన్ రాసిన అనంతరం టీటీ ఇంజక్షన్ తీసుకోవాలి. రేబిస్ ఇమ్యూనోగ్లోబులిన్‌లా టీకా తీసుకోవడం వల్ల రేబిస్ వ్యాధి బారి నుంచి బయటపడవచ్చని వైద్యులు సూచిస్తున్నారు. రాబీపూర్ వంటి చిక్‌ఎంబ్రియో టీకాలను ఇస్తారు. కుక్క కరిచిన రోజు 1, మూడవ రోజు, 7వ రోజు, 14వ రోజు, 28 రోజులకు వరుసగా ఇంజక్షన్‌లు వేసు కోవాలి. దీని ద్వారా రేబిస్ వ్యాధి నుంచి బయటపడవచ్చు.

● లోపించిన అవగాహన సదస్సులు

రేబిస్ వ్యాధితో దేశవ్యాప్తంగా యేటా 20 వేల మంది మృతి చెందు తున్నారని జాతీయ వైద్య ఆరోగ్య శాఖ ఇటీవల వెల్లడించింది. కుక్క కాటుతో వచ్చే రేబిస్ వ్యాధిపై అధికారులు అవగాహన సదస్సులు నిర్వహించడం లేదు. దీంతో అవగాహన లేక ప్రజలు భయాందోళనలకు గురై ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. కుక్కల దాడిలో గాయపడిన వారు గ్రామాల్లో ఇప్పటికీ మూఢనమ్మకాలతో ఆకు పసర్లు పూస్తున్నారు. కుక్కల దాడిలో గాయపడిన వారు ఎక్కువగా 15 ఏండ్లలోపు చిన్నారులే ఉంటున్నారు.

పాఠశాలకు వెళ్తుంటే కరిచాయి

-సాంబారి నాగరాజు, కొత్త వరిపేట



ఐదేండ్ల కుమారుడు హర్షవర్ధన్‌ను కుక్కలు వెంటపడి కరిచాయి. దీంతో స్థానికులు గమనించి కుక్కల బారి నుంచి కాపాడారు. వెంటనే ఆసుపత్రికి తీసుకువెళ్లి ఇంజక్షన్‌లు వేయించాం. గ్రామంలో కుక్కలు బాగా పెరిగిపోయాయి. రేబిస్ వ్యాధి రాకుండా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.

కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నాం

-శంకర్, జిల్లా పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు



జిల్లాలో కుక్కల సంఖ్యను తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిం ది. మగ కుక్కలకు ఆపరేషన్ ద్వారా సంతాన ఉత్పత్తిని తగ్గించేందుకు చర్యలు చేపడుతున్నాం. గ్రామపంచాయతీలకు ప్రత్యేక నిధులు కేటాయిం చి కుక్కలను అటవీ ప్రాంతంలో వదిలేసేలా చర్యలు తీసుకొంటున్నాం. కుక్కలు సమూహంగా ఉన్నప్పుడు పరిగెత్తే ప్రయత్నం చేయవద్దు. పిల్లలను రోడ్లపైకి ఒంటరిగా వెళ్లనివ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

ఒక్కసారి రేబిస్ వ్యాధి బారిన పడితే ప్రాణాలతో బయట పడడం జరగదని వైద్యులు అంటున్నారు. ప్రాథమిక స్థాయిలో చికిత్సలు తీసుకుంటే రేబిస్ వ్యాధి నుంచి తప్పించుకోవచ్చు.

● జిల్లాలో జరిగిన కుక్కల దాడులు

మంచిర్యాల జిల్లాలో కుక్కలు దాడులు పెరిగిపోతున్నాయి. 2019 లో 3048, 2020 లో 2401, 2021లో 2168, 2022లో 1685, 2023లో 2275, 2024 జనవరిలో 102 మంది కుక్కల దాడిలో గాయపడ్డారు.

ప్రశాంతంగా సీవోఈ సెట్



బెల్లంపల్లి పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్‌సీవో

బెల్లంపల్లి, ఫిబ్రవరి 4: ఆదిలాబాద్ రీజియన్‌లోని ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లో 14 పరీక్ష కేంద్రాల్లో సీవోఈ సెట్ (సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్సీ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్) పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు ఆదిలాబాద్ రీజియన్ సంక్షేమ గురుకులాల ఆర్‌సీవో కొప్పుల స్వరూపరాణి తెలిపారు. ఆదివారం బెల్లంపల్లిలోని మూడు పరీక్ష కేంద్రాలను ఆమె సందర్శించారు. ఆమె మాట్లాడుతూ ఆదిలాబాద్ రీజియన్‌లోని ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లోని 14 పరీక్ష కేంద్రాల్లో 5918 మంది విద్యార్థులకు గాను 5774 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 144 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు నీరు తదితర సౌకర్యాలను కల్పించామన్నారు. పరీక్ష ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగిందన్నారు. ఆర్‌సీవో వెంట చీఫ్ సూపరింటెండెంట్‌లు ఐనాల సైదులు, స్వరూప, సంతోష్, రూట్ అధికారులు దశరథం, ఆనందరెడ్డి, డిపార్టుమెంటల్ అధికారులు శ్రీధర్, రమేష్‌బాబు,మోహన్‌లు ఉన్నారు. బెల్లంపల్లిలోని పరీక్ష కేంద్రాల వద్ద తాళ్లగురిజాల ఎస్‌ఐ నరేష్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

నస్పూర్, ఫిబ్రవరి 4 : నస్పూర్ మున్సిపాలిటీ గోదావరి కాలనీలోని ఝాన్సీ ఉన్నత పాఠశాల పదో తరగతి 2002-03 విద్యా సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం కలెక్టరేట్ చౌరస్తా సమీపంలోని ఫంక్షన్ హాల్‌లో జరిగింది. నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందోత్సవాల మధ్య వేడుకను నిర్వహించారు. చిన్న నాటి విషయాలను గుర్తు చేసుకుంటూ మధుర జ్ఞాపకాలను పంచుకున్నారు. నాటి గురువులు యాదవ్, తిరుపతి, యాకూబ్, రవి కిరణ్, మురళి, మోహన్, విజయ, విజయలక్ష్మి, విమల, సుజాతలను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సజావుగా ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

ఏసీసీ, ఫిబ్రవరి 4 : ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు నాలుగో రోజు ఆదివారం ప్రశాంతంగా జరిగాయి. ఉదయం నిర్వహించిన పరీక్షలో జనరల్ విభాగంలో 578 మంది విద్యార్థులకు 556 మంది హాజరు కాగా, ఒకేషనల్ విభాగంలో 224 మందికి 196 మంది హాజరయ్యారు. మొత్తం 802 మందికి 752 మంది హాజరు కాగా 50 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం నిర్వహించిన పరీక్షలో జనరల్‌లో 417 మందికి 405 మంది, ఒకేషనల్‌లో 240 మందికి 229 మంది మొత్తం 657 మందికి 634 మంది పరీక్షకు హాజరయ్యారు. 23 మంది గైర్హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా 36 పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు డీఐఈవో శైలజ తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డిని అరెస్టు చేయాలి

మందమర్రిటౌన్, ఫిబ్రవరి 4: బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితబంధు పథకం ఇప్పిస్తానని రూ. 62 లక్షల వరకు వసూలు చేసిన జనగామ మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని ఆది జాంబవంతుల కమిటీ నాయకులు శంకర్, రాజనర్సులు కోరారు. ఆదివారం వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యేపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, పార్టీ నుంచి సస్పెండ్ చేయాలన్నారు. డబ్బులు ఇవ్వాలని బాధితులు అడిగితే వారిపై దాడులకు పాల్పడుతున్నాడన్నారు. మాజీ ఎమ్మెల్యే వసూలు చేసిన డబ్బులను తిరిగి బాధితులకు ఇప్పించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళనలు చేపడతామని తెలిపారు. నాయకులు రాజం, శంకర్, కిరణ్, పోలు తదితరులు పాల్గొన్నారు.

స్కావెంజర్ పోస్టు భర్తీకి ఆహ్వానం

దండేపల్లి, ఫిబ్రవరి 4: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న స్కావెంజర్ పోస్టు భర్తీ కోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈవో కాసుల రవీందర్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. మండలానికి చెందిన మహిళలు 7వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, 18-48 ఏళ్ల వయసు వారు దరఖాస్తు చేసుకోవాలని, ఈనెల 6వ తేదీలోగా మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈవో కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలన్నారు. అవకాశంను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రైతుల సంక్షేమానికి నిరంతరం కృషి



రైతు అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు

ఏసీసీ, ఫిబ్రవరి 4: రైతుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు అన్నారు. రైతుఉత్పత్తిదారులు, నాబార్డు సంస్థ సహకారంతో ఆదివారం జిల్లా కేంద్రంలోని పద్మనాయక ఫంక్షన్ హాలులో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి రైతు అవగాహన సదస్సులో కలెక్టర్ బదావత్ సంతోష్, అదనపు కలెక్టర్ రాహుల్‌లతో కలిసి పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల శ్రేయస్సుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందన్నారు. రుణాల కోసం బ్యాంకులకు వచ్చే రైతులతో అధికారులు మర్యాదగా ప్రవర్తించి వారి ఇబ్బందులను తొలగించేలా కృషి చేయాలన్నారు. మంచిర్యాల మార్కెట్‌కు రోజు మహారాష్ట్ర, కర్ణాటక, ఏపీ నుంచి కూరగాయలు దిగుమతి అవుతున్నాయని, ఈ ప్రాంత రైతులు కూరగాయలు పండిస్తే బాగుంటుందన్నారు. నీటి వసతి పెరిగినందున రైతులు మూడు పంటలు వేసే దిశగా ఆలోచన చేయాలని, ఇందుకు అధికారులు సహకారం, ప్రోత్సాహం అందించాలన్నారు. పాడి పశువుల పెంపకం ద్వారా పాల ఉత్పత్తి పెంచాలని రైతులను కోరారు. సేంద్రియ ఎరువుల వాడకంతో పర్యావరణానికి మేలు జరగడంతో పాటు ప్రజల ఆరోగ్యం బాగుంటుందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు పంటల బీమాను మండలం యూనిట్‌గా అమలు చేశామని, ప్రస్తుతం విలేజ్‌ను యూనిట్‌గా పరిగణించనున్నట్లు తెలిపారు. రెండో విడత గొర్రెల పంపిణీ కోసం గత ప్రభుత్వ హయాంలో రైతులు కట్టిన డీడీలు అధికారుల వద్ద ఉన్నాయని, ప్రభుత్వ నిర్ణయం, రైతుల అభీష్టం మేరకు గొర్రెలు పంపిణీ లేదా డబ్బులను తిరిగి ఇస్తామన్నారు. పత్తి కొనుగోళ్ల విషయంలో రైతులు ఇబ్బందులు పరిష్కరిస్తామన్నారు. వ్యవసాయాధికారుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైన రైతులకు బ్యాంకుల నుంచి రుణం అందేలా కృషి చేస్తామన్నారు. అధికారులు బాధ్యతయుతంగా విధులు నిర్వహించాలన్నారు. నిజామాబాద్ జిల్లా అంకాపూర్‌లో రైతులు సొసైటీగా ఏర్పడి అభివృద్ధి చెందారన్నారు. మంచిర్యాల రైతులు సంఘటితమై సొసైటీలుగా ఏర్పడి అభివృద్ధి చెందేలా కృషి చేస్తానన్నారు. విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో పాఠశాలల సమస్యల పరిష్కారం, అభివృద్ధికి రూ.15.50 కోట్లు అడిగారని, నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి రూ.5 కోట్లు, మరిన్ని నిధులు వెచ్చించి ప్రైవేటు దీటుగా అభివృద్ధి చేస్తామన్నారు.

కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. భూసార పరీక్షలు నిర్వహించి ఏ భూమిలో ఏ పంట వేయాలో అధికారులు సూచనలు ఇస్తారన్నారు. బ్యాంకుల ద్వారా రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డులు అందిస్తామని, కోల్డ్ స్టోరేజీలు, గోదాములు, జిన్నింగుమిల్లులు, రైసుమిల్లుల ఏర్పాటుకు బ్యాంకుల ద్వారా రుణాలు పొందవచ్చన్నారు. వ్యవసాయంతోపాటు గొర్రెలు, మేకలు, కోళ్ల పెంచడం ద్వారా లబ్ధి పొందవచ్చన్నారు. శాస్త్రవేత్తలు మిద్దె పంటలు, పెరటి తోటలు, సేంద్రియ వ్యవసాయం, ఎరువులు, పురుగుల మందులపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం రైతులు ఏర్పాటు చేసిన స్టాళ్లను ఎమ్మెల్యే, కలెక్టర్, అదనపు కలెక్టర్‌లు సందర్శించారు. హాజీపూర్, లక్సెట్టిపేట, దండేపల్లి మండలాల వ్యవసాయ ఉత్పత్తిదారుల సంఘాల ప్రతినిధులు గోనె శ్యాంసుందర్‌రావు, వినయ్ ప్రకాష్‌రావు, జిల్లా వ్యవసాయాధికారి కల్పన, యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ అపర్ణరెడ్డి, జిల్లా ఉద్యానవ శాఖ అధికారి, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త శివకృష్ణ, ప్రధానమంత్రి అవార్డు గ్రహీత రైతు మల్లికార్జున్‌రెడ్డి, జిల్లా నాబార్డు ఎండీ, లీడ్ బ్యాంకు మేనేజర్, పశు సంవర్ధక శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

రైతు పక్షపాతి ప్రేంసాగర్‌రావు

ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు రైతు పక్షపాతి అని కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్ల సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి, ప్రాథమిక సహకార సంఘం డైరెక్టర్ తూముల వెంకటేష్‌లు అన్నారు. ఆదివారం పాత మంచిర్యాలలో ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో తాలు, తప్ప తేమ పేరిట చేస్తున్న దోపిడీని అరికట్టారన్నారు. రైతు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎడ్లబండ్లపై రైతు అవగాహన సదస్సుకు వెళ్లారు. తూముల వెంకట్రామయ్య, మల్లయ్య, ఆశాలు, మల్లయ్య, భీమయ్య, పెంట రజిత, లావణ్య, ఒడ్నాల శ్యాం పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలి



ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇస్తున్న కాంగ్రెస్ నాయకులు

తాండూర్, ఫిబ్రవరి 4: మండలంలోని రేచిని గ్రామపంచాయతీలో పలు అభివృద్ధి పనుల కోసం నిధులను మంజూరు చేయాలని రేచిని గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఎమ్మెల్యే గడ్డం వినోద్‌కు వినతి పత్రం అందించారు. నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రేచిని గ్రామం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. రేచిని గ్రామాన్నిఅభివృద్ధి చేయాలని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో మౌలిక సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని పేర్కొన్నారు. సింగిల్ విండో డైరెక్టర్ సంతోష్, నాయకులు వెంకాగౌడ్, భాస్కర్‌గౌడ్, ఆనంద్,నాగేష్, కృష్ణ, రమేష్, శ్రీనివాస్, తిరుపతి పాల్గొన్నారు.

కరాటే, యోగా పోటీలు ప్రారంభం

బెల్లంపల్లి, ఫిబ్రవరి 4: పట్టణంలోని ఆర్యవైశ్య భవన్‌లో స్వర్గీయ కాకా వెంకటస్వామి స్మారకార్థం నిర్వహిస్తున్న జాతీయ స్థాయి యోగా, కరాటే పోటీలు ఆదివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. పోటీలను బెల్లంపల్లి, చెన్నూరు ఎమ్మెల్యేలు గడ్డం వినోద్, గడ్డం వివేక్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరాటే ఆత్మరక్షణకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. యోగాతో ప్రశాంతత, మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు కరాటే నేర్పించాలని, ఆత్మరక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. పోటీల్లో పెద్ద సంఖ్యలో కరాటే క్రీడాకారులు, యోగా చేసేవారు పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేలకు జ్ఞాపికను అందజేశారు. కాంగ్రెస్ యువ నాయకుడు గడ్డం వంశీకృష్ణ, నాయకులు మునిమంద రమేష్, ఎనగందుల వెంకటేష్ క్రీడాకారులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలను ఎంపీ ఎన్నికలతో ముడిపెట్టడం తగదు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రఘునాథ్

ఏసీసీ, ఫిబ్రవరి 4: అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకు లోక్‌సభ ఎన్నికలతో ముడి పెట్టడం తగదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్‌కు 17 ఎంపీ స్థానాల్లో గెలిచి కేంద్రంలో అధికారంలోకి వస్తేనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రధాని మోదీ నాయకత్వంలో బీజేపీ 350కి పైగా స్థానాలు సాధించి మూడోసారి అధికారంలోకి వస్తుందన్నారు. దేశ వ్యాప్తంగా ప్రజలందరు బీజేపీ వైపు ఉన్నారని, ప్రధాని మోదీ ప్రజల కోసం, మహిళ సాధికారత, రైతుల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తున్నారన్నారు. మోదీ పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. పెద్దపల్లి లోక్‌సభ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి గెలిచి పార్లమెంట్‌కు వెళ్లడం ఖాయమన్నారు. పెద్దపల్లి పార్లమెంట్‌లో వేల కోట్ల రూపాయలు ఉన్న పారిశ్రామిక వేత్తలు జిల్లాలో కుటుంబ పాలన కొనసాగిస్తూ మరోసారి ప్రజలను మోసం చేయాలని కపట నాటకాలకు తెరలేపారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. సమావేశంలో నాయకులు దుర్గం అశోక్ పాల్గొన్నారు.

క్రమశిక్షణ కమిటీ చైర్మన్‌కు సన్మానం

మందమర్రిటౌన్, ఫిబ్రవరి 4 : ఐఎన్‌టీయూసీ యూనియన్ క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ కాంపెల్లి సమ్మయ్యను ఆదివారం పట్టణంలోని ఆయన నివాసంలో ఆదిజాంబవంతుల సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. జ్ఞాపికలను అందజేశారు. సంఘం గౌరవాధ్యక్షుడు కంబాల రాజనర్సు, అధ్యక్షుడు వాసాల శంకర్‌లు మాట్లాడుతూ యూనియన్ అభివృద్ధికి పాటు పడుతున్న సమ్మయ్యకు పదవి రావడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆవునూరి పోశం,బిజునూరి శంకర్, తుంగపిండి శ్రీనివాస్, పోశం,రాజనర్సు, రాజం, శ్రీనివాస్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ అభివృద్ధికి సహకరిస్తాం



మంచిర్యాలలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు, బెల్లంపల్లిలో క్రికెట్ కిట్‌లను అందజేస్తున్న ఎమ్మెల్యేలు వినోద్, వివేక్

ఏసీసీ, ఫిబ్రవరి 4: పెద్దపల్లి పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలో క్రికెట్ అభివృద్ధికి సహకరిస్తామని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేకానంద, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్‌లు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే వివేకానంద నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మాజీ కేంద్ర మంత్రి కాకా వెంకటస్వామి అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్, మంత్రి చిదంబరంతో మాట్లాడి ఐసీసీ చాంపియన్ ట్రోఫీ 2006 నిర్వహణకు కృషి చేశారని, ట్రోఫీ నిర్వహణతోనే వరల్డ్‌కప్ నిర్వహించేందుకు అవకాశం దక్కిందన్నారు. బీసీసీఐ ఏర్పాటులో వెంకటస్వామి కృషి చేశారన్నారు. హైద్రాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గడ్డం వినోద్ రాష్ట్రంలో, దేశంలో క్రికెట్ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని ఎమ్మెల్యే వివేకానంద పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రికెట్ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అన్ని జిల్లాల్లో హెచ్‌సీఏ తరుపున క్రికెట్ టోర్నమెంట్‌లు నిర్వహించామన్నారు. హైద్రాబాద్‌లోని ఉప్పల్‌లో రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియం నిర్మాణానికి రూ.4.50 కోట్లు విశాఖ ఇండస్ట్రీస్ నుంచి అందించామన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో కాకా వెంకటస్వామి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను త్వరలో నిర్వహిస్తామన్నారు. టోర్నమెంట్‌లో విన్నర్‌లకు రూ.3 లక్షలు, రన్నర్‌లకు రూ.2 లక్షలు అందిస్తామన్నారు. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొదట మండల స్థాయిలో 38 మ్యాచ్‌లు నిర్వహించి వాటిలో నుంచి జిల్లా స్థాయికి ఎంపిక చేసి 21 మ్యాచ్‌లు నిర్వహించనున్నట్లు తెలిపారు. టోర్నమెంట్ పాల్గొనే జట్లకు క్రికెట్ కిట్‌లు, ఇతర సామగ్రి అందిస్తామన్నారు. చెన్నూరు, బెల్లంపల్లి నియోజకవర్గాల్లో మండలానికో క్రికెట్ స్టేడియం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఇకపై యేటా కాకా వెంకటస్వామి పేరిట క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. టోర్నమెంట్ విజయవంతానికి సహకరించాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో క్రికెట్ మైదానాలు ఏర్పాటు చేసేలా కృషి చేస్తామన్నారు. గడ్డం వంశీకృష్ణ, పీసీసీ సభ్యుడు రఘునాథ్‌రెడ్డి, కేవీ ప్రతాప్, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో ముందుకు వెళ్లాలి

బెల్లంపల్లి: క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని బెల్లంపల్లి, చెన్నూరు ఎమ్మెల్యేలు గడ్డం వినోద్, గడ్డం వివేక్‌వెంకటస్వామి అన్నారు. ఆదివారం ఎఎంసీ క్రీడా మైదానంలో కాకా వెంకటస్వామి స్మారకార్థం పెద్దపల్లి పార్లమెంట్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. అంతకుముందు కాకా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యేలు మాట్లాడుతూ కాకా వెంకటస్వామి క్రీడలకు, క్రీడాకారుల అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో కాకా కృషి మరువలేనిదన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, క్రీడలతో దేహదారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసంతోపాటు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం సాధించవచ్చన్నారు. అనంతరం ఎమ్మెల్యేలు క్రీడాకారులను పరిచయం చేసుకుని బౌలింగ్, బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్తేజ పరిచారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు క్రికెట్ కిట్‌లను పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, పట్టణాధ్యక్షుడు మల్లయ్య, నాయకులు గడ్డంవంశీకృష్ణ, మునిమంద రమేష్, సిరంగి శంకర్, ఎండీ ఈసా, రమేష్‌బాబు, క్రీడాకారులు పాల్గొన్నారు.

సదా మీ సేవలో ఆంధ్రజ్యోతి
అ చిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి
చందాదారులు/సంవత్సర చందాదారులుగా చేరాలనుకుంటూన్నారా!
అయితే దిగువ పేర్కొన్న ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు
మా సిబ్బంది తక్షణం వచ్చి మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు.
పత్రిక పంపిణిలో మీరు ఏమైనా అసౌకర్యం
ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు.
మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు.
మంచిర్యాల : 7780658811
9492968431
C.O : 99854 11276
ఇట్లు: బ్రాంచ్ మేనేజర్

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS
BUSINESS OFFER
★ Sri Avani Eco-life Pvt. Ltd. తక్కువ పెట్టుబడితో వ్యాపారాన్ని ప్రారంభించండి. ప్లాస్టిక్ కవర్లకు బదులుగా బయో డిగ్రేడబుల్ కవర్లను మార్కెటింగ్ చేయుటకు మండలాల వారిగా డీలర్లు కావలెను. Ph:9493786468 / 6301041696.
AJH-13344
3+2 స్కీం కలదు
పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.
పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవిటి
క్లాసిఫైడ్ ప్రకటనలకు సంప్ర : మంచిర్యాల
సెల్ : 99854 11038, 99854 03314
క్లాసిఫైడ్ ప్రకటనలకు సంప్ర : కాగజ్‌నగర్
సెల్ : 99854 08147